# ఓరల్ యాంటీవైరల్స్ అంటే ఏమిటి?

## కొవిడ్-19 ఉన్న ఎవరికైనా మెరుగు కావడానికి సాయపడే మాత్రలు.

మీకు తీవ్రమైన కొవిడ్-19 ప్రమాదం ఉన్నట్లయితే, గడిచిన 5 రోజుల్లో మీకు కొవిడ్-19 కొరకు పాజిటివ్‌గా టెస్ట్ చేయబడితే, సిఫారసు చేసిన నోటి ద్వారా తీసుకునే యాంటీవైరల్ మాత్రలను తీసుకోవాలని మీరు పరిగణించవచ్చు. రెండు చికిత్సలు లభ్యమవుతాయి: పాక్స్‌లోయిడ్™ (Pfizer) మరియు లెగివిరియో(Merck). మీ వయస్సు, ఆరోగ్య చరిత్ర, మీకు ఎంతకాలంగా రోగలక్షణాలు ఉన్నాయనే దాని ఆధారంగా ఈ కొవిడ్-19 చికిత్సల్లో ఒకదానిని పొందేందుకు మీరు అర్హులు కావొచ్చు.

SARS-CoV-2 వైరస్ (కొవిడ్-19కు కారణమయ్యే వైరస్) మీ శరీరంలో రెట్టింపు కాకుండా, మీ శరీరంలోని వైరస్ పరిమాణాన్ని తగ్గించడం లేదా మీ రోగనిరోధక వ్యవస్థకు సహాయపడటం ద్వారా ఓరల్ యాంటీవైరల్ చికిత్స మీ శరీరం కొవిడ్-19తో పోరాడటానికి సాయపడుతుంది. చికిత్సను పొందడం ద్వారా, మీకు తీవ్రమైన రోగలక్షణాలు తక్కువగా ఉంటాయి, మీ అస్వస్థత క్షీణించే అవకాశాలు మరియు ఆసుపత్రిలో సంరక్షణ పొందాల్సిన అవకాశాన్ని తగ్గించవచ్చు.

- ### నేను నోటి ద్వారా యాంటీవైరల్‌ను ఏవిధంగా తీసుకోవాలి?

నోటి ద్వారా యాంటీవైరల్ చికిత్స పొందడటం అంటే మీరు మాత్రలు తీసుకోవడం అని అర్థం. మీ ఆరోగ్య సంరక్షణ ప్రదాత ద్వారా ఆదేశించినట్లుగా మీరు నోటి ద్వారా తీసుకునే యాంటీవైరల్ చికిత్సను తీసుకోవాలి. మోతాదులను దాటవేయవద్దు లేదా ఒక మోతాదును మిస్ అయితే అదనపు మోతాదులను తీసుకోవద్దు. మీరు వాటిని పూర్తి చేసేంత వరకు లేదా మిమ్మల్ని ఆపమని మీ వైద్య సంరక్షణ ప్రదాత మీకు చెప్పేంత వరకు మీరు అన్ని చికిత్సలను పొందాలి. ఆహారంతో లేదా ఆహారం లేకుండా నోటి ద్వారా తీసుకునే యాంటీవైరల్స్ తీసుకోవచ్చు, మాత్రలు పగలగొట్టడం లేదా నలగగొట్టకుండా మొత్తం మింగాలని మీకు సిఫారసు చేయబడుతుంది.

- ### మూత్రపిండాలు లేదా కాలేయ సమస్యలు వంటి అంతర్లీన ఆరోగ్య పరిస్థితులు నాకు ఉంటే ఏమిటి?

ఏదైనా ఔషధాన్ని తీసుకోవడానికి ముందు, మీ ఆరోగ్య చరిత్ర గురించి మీరు మీ ఆరోగ్య సంరక్షణ ప్రదాతతో మాట్లాడాలి. దీనిలో మీకు ఇప్పటికే ఉండే ఏవైనా ఆరోగ్య పరిస్థితులు మరియు ప్రిస్క్రిప్షన్ ఔషధాలు, చిట్టీ లేకుండా కొనుగోలు చేసే ఔషధాలు, విటమిన్‌లు, మీరు తీసుకునే సప్లిమెంట్‌ల గురించి చెప్పడంతో సహా ఉంటుంది.

మూత్రపిండాలు లేదా ఏదైనా కాలేయ సమస్యలు ఉండే వ్యక్తులు నోటి ద్వారా తీసుకునే యాంటీవైరల్ ఔషధాన్ని తీసుకోవడానికి ముందు తమ పరిస్థితి గురించి వారి ఆరోగ్య సంరక్షణ ప్రదాతకు తెలియజేయాలి. మీకు నోటిద్వారా తీసుకునే యాంటీ వైరల్ చికిత్స సరైనదా, మీ మోతాదు తగినదా అని మీ ఆరోగ్య సంరక్షణ ప్రదాత నిర్ణయించవచ్చు. నిర్దిష్ట పరిస్థితులు ఉండే వ్యక్తుల కొరకు కొన్ని చికిత్సలు సిఫారసు చేయకపోవచ్చు.

- ## ఓరల్ యాంటీవైరల్ చికిత్సకు నాకు అర్హత లేనట్లయితే నేను ఏమి చేయాలి?

నోటి ద్వారా తీసుకునే యాంటీవైరల్ చికిత్స కొరకు మీరు అర్హులు కాదని లేదా ఇది మీకు సరైనది కాదని మీ ఆరోగ్య సంరక్షణ ప్రదాత నిర్ణయించవచ్చు. దీనికి అనేక కారణాలు ఉండవచ్చు. మీరు అన్ని అర్హతా ప్రమాణాలను కలిగి ఉండకపోవచ్చు, లేదా నిర్దిష్ట చికిత్సల కొరకు తగిన ఆరోగ్య పరిస్థితి మీకు లేకపోవచ్చు. మీ అత్యుత్తమ చికిత్స ఎంపికల గురించి ఆరోగ్య సంరక్షణ ప్రదాతతో చర్చించండి.

Washington State Department of Health

DOH 825-029 May 2022 Telugu

ఈ డాక్యుమెంట్‌ని మరో ఫార్మెట్‌లో అభ్యర్ధించడానికి, 1-800-525-0127కు కాల్ చేయండి. బధిరులు లేదా వినటం కష్టంగా ఉండే వినియోగదారులు, దయచేసి 711 (Washington Relay)కు కాల్ చేయండి లేదా mailto:ecivil.rights@doh.wa.gov కు ఇమెయిల్ పంపండి.